# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 29 జనవరి, 2026 | పేజీలు :06




మీడియా సెంటర్ ప్రారంభించిన కలెక్టర్ 2



# సమ్మక్క సారలమ్మ మహా జాతర ప్రారంభం

2లో

## తల్లుల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి/మొగుళ్ళపల్లి :** సమ్మక్క సారలమ్మ తల్లుల చల్లని చూపుతో నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలం ములకల పల్లి మొగుళ్ళపల్లి గ్రామాల మధ్య పెద్ద వాగు ఒడ్డున ప్రకృతి ఒడిలో జరిగే మినీ మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను ఎమ్మెల్యే దర్శించు కున్నారు. ఈ సందర్భంగా తరువాయి 2లో

## చింతలగట్టు జాతర ప్రారంభం



2లో

వనం నుండి సారలమ్మరాకతో వట్టేవాగు జాతరలో భక్తుల రద్దీ

## మీడియా సెంటర్ ప్రారంభించిన కలెక్టర్

ప్రజాపక్షం/మెదక్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను అదనపు ఎస్పీ మహేందర్, అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఆర్ ఓ బాబు రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లుల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే మాట్లాడుతూ, వనదేవతలను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, కోరిన కోరికలు తీరుస్తూ ప్రజల కష్టాలను నెరవేరుస్తున్న గిరిజన ఆదివాసీ దైవం సమ్మక్క సారలమ్మ అని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో జరిగే అన్ని మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం జాతరలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్, సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సరుకులు అందజేత



ప్రజాపక్షం/కాళేశ్వరం : మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలోని ఎస్టీ కాలనీలో మబ్బు పోసక్క అనే మహిళ మృతి చెందగా బుధవారం మృతురాలి 3 వరోజు కార్యక్రమంలో భాగంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులకు 9వ వార్డు సభ్యుడు సయ్యద్ ఇమ్రాన్ అండగా నిలిచి ఆ కార్యక్రమానికి అవసరమైన బియ్యం, నూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులు అందజేసి తన ఉదారతను చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంగాయి సదువలి పాల్గొన్నారు.

## మొదటిరోజు మూడు నామినేషన్లు

ప్రజాపక్షం/భూపాలపల్లి : భూపాలపల్లిలో తొలిరోజు మూడు నామినేషన్ భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా 30 వార్డుల గాను తొలిరోజు మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. భూపాలపల్లి మునిసిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కోసం పలు కౌంటర్లు ఏర్పాటు చేసి అధికారులు నామినేషన్లను స్వీకరించారు. మొదటిరోజు 3 నామినేషన్ లు దాఖలయింది. నేడు, రేపు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనుంది. చివరి రోజు రేపు నామినేషన్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.

# సమ్మక్క సారలమ్మ మహా జాతర ప్రారంభం

ప్రజాపక్షం/ములుగు : అశేష భక్తజన సందోహం నడుమ ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ మహాజాతర బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యింది. జాతర తొలి రోజు ఆచారాల ప్రకారం కన్నెపల్లి నుండి సారలమ్మ దేవత గద్దెపైకి రాకతో మహా జాతర అంకురార్పన జరిగింది. బుధవారం ఉదయం 11.30గంటల నుండి 12గంటల మధ్య సమ్మక్క సారలమ్మ పూజారులు గద్దెల వద్దకు చేరుకొని పుట్టమన్నుతో గద్దెలను అలికి శుద్ధి చేశారు. ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం గొట్టు గోత్రాల ప్రకారం ఆదివాసీ సాంప్రదాయ పద్ధతుల్లో పీఠ ముగ్గులు వేసి అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీర, సారెలను సమర్పించి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 5గంటల నుండి 6గంటల సమయంలో కన్నెపల్లి నుండి హనుమంతుని రక్షా కవచంలో సారలమ్మ దేవత బయలు దేరి, రాత్రి 9గంటల నుండి 10గంటల మధ్య మేడారం గద్దెలకు చేరుకున్నారు. అదేవిధంగా కొండాయి నుండి గోవిందరాజులు, పూనుగొండ్ల నుండి పగిడిద్ద రాజులను పూజారులు మేడారం గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. మాఘ శుద్ధ పౌర్ణమి వెన్నెలలో సమ్మక్క అమ్మవార్లకు పగిడిద్ద రాజులకు ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మేడారం ప్రధాన పూజారి సిద్దబోయిన అరుణ్‌కుమార్ మాట్లాడుతూ భక్తులందరూ అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని, ప్రభుత్వం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.

# చింతలగట్టు జాతర ప్రారంభం

ప్రజాపక్షం/గూడూరు : చింతలగట్టు వట్టేవాగు మినీ మేడారం జాతర పురస్కరించుకుని బుధవారం సమ్మక్క సారలమ్మ జాతరను వైభవంగా నిర్వహించారు. సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు, నాగులమ్మ, జంపన్న గద్దెలపైకి ఆదివాసిలు సాంప్రదాయబద్దంగా పూజారులు దారం సిద్ధు జాతర కమిటి ఆధ్వర్యంలో మచ్చర్ల శివారు కోమురం భీమ్‌నగర్ నుంచి గోవిందరాజును జగన్నాయకులగూడెం నుంచి పగిడిద్దరాజు కోత్తగూడ మండలం గోపాలపేరం నుంచి నాగులమ్మను బయ్యారం మండలం గురిమిల్ల నుంచి జంపన్న మట్టేవాడ నండి సారలమ్మను దేవత తీసుకువచ్చి దేతల సామాగ్రిని తీసుకెళ్ళి డోలు దాయిద్యాలతో సారలమ్మ గుడికి చేర్చారు. దూప నైవేధ్యాలు సమర్పించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని చింతలగట్టు వట్టేవాగు సమ్మక్కసారలమ్మ జాతర వైభవపేతంగా జరుపుకునే చింతలగట్టు వట్టేవాగు మీనీ మేడారం మహాజాతర బుధవారం భక్తజన ప్రవాహంతో అడవి ప్రాంతమంతా జనారణ్యంగా మారింది. మండలంలోని మచ్చర్ల శివారు వట్టేవాగు మినీ మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర కోయపూజారులైన దారం సిద్ధు జాతర కమిటి అధ్యక్షుడు కారం లక్ష్మయ్య కమిటి సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. పగిడిద్దరాజు గద్దెకు చేరుకోగా సారలమ్మ బుధవారం రాత్రి గద్దెపై కొలువుదీరినారు. ఈమహాజాతర నాలుగు రోజులపాటు వైభవంగా జరుగుతుంది. జాతరకు మండలం నుండి కాకుండా బయ్యారం గార్ల కొత్తగూడ గంగారం తోర్రురు కేసముద్రం మహబూబాబాద్ జిల్లా తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు చేరుకోని తల్లులను దర్శనం చుసుకోంటారు. బుధవారం సారలమ్మ రాకతో భక్తులతో సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణమంతా జనంతో కిటకిటలాడింది. నిర్వాహకులు ఏర్పాటు చేశారు. జాతరలో అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చింతలగట్టు వట్టేవాగు జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల కోసం పోలీసులు నిఘా పరిరక్షణలో ఎస్సై గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ నాగ భవాని ఎప్పటికప్పుడు జాతర ప్రాంగణమంతా తిరుగుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాతర కమిటి సలహాలు సూచనలు ఇస్తున్నారు.

**దారులన్నీ వట్టేవాగు జాతర వైపు**

**ట్రాఫిక్ నియంత్రణను పర్యవేక్షిస్తున్న ఎస్ఐ గిరిధర్‌రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల శివారు చింతగట్టు వట్టేవాగు జాతర రహదారున్నీ భక్తులతో నింగిపోయాయి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తమ ప్రైవేట్ ప్రభుత్వ వాహనాల్లో జాతరకు చేరుకుంటున్నారు. అదేవిధంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కరి జరిగే ఈజాతర పెద్ద ఎత్తున భక్తుల రాకతో చింతగట్టు వట్టేవాగు జాతర సందడి వాతావరణం నెలకుంది అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి సైతం ఈ జాతరకు భక్తులు వస్తుండగా అధికారులు పెద్ద ఎత్తున సదుపాయాలను కల్పిస్తున్నారు. ఈసందర్బంగా తాహసిల్దార్ నాగభవాని వట్టేవాగు జాతర వివరాలను ఎప్పట్పిడు అధికారుల నుండి తెలుసుకోని పర్యవేక్షిస్తున్నారు,

# ప్రశాంతంగా జాతర నిర్వహించుకోవాలి

వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత



ప్రజాపక్షం/కమలాపూర్ : సమ్మక్క సారలమ్మ జాతరలో మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని డిసిపి ధారా కవిత ప్రజలకు సూచించారు. కమలాపూర్, కన్నూరు, మర్రిపల్లి గూడెం, మాదన్నపేట గ్రామాలలో జరుగు సమ్మక్క సారలమ్మ జాతరలో పోలీస్ వారు ప్రజలు పాటించవలసిన విషయాలను వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత, కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ఆయా గ్రామాలలోని సమ్మక్క సారలమ్మ జాతర జరుగు స్థలాలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో ముఖ్యంగా కన్నూర్ గ్రామంలో జరుగు సమ్మక్క సారలమ్మ జాతరకు జమ్మికుంట వైపు నుండి వచ్చు గ్రామాలు అయిన మడిపల్లి, మల్యాల, సిరిసేడు, కనగర్తి, లక్మాజిపల్లి, రామన్నపల్లి, గుండేడు మీదుగా వచ్చు భక్తులు, ఇతర గ్రామాల నుండి వచ్చు భక్తులు ఎవరైనా కన్నూరు గ్రామం వద్ద గల కమాన్ వద్ద నుండి ప్రవేశించి దర్శనం అనంతరం కొత్తపల్లి గ్రామం వైపుగా బయటికి వెళ్ళవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. జాతర కమిటీ పాలకవర్గం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తూ పోలీసులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో కమలాపూర్ సిఐ నవీన్, ఎస్ఐలు మధు, దిలీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల జిల్లా మారలేదు




ప్రజాపక్షం/కేసముద్రం : మహబూబాబాద్ జిల్లా ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ కేసముద్రం మండలం పెనుగొండ శివారు కట్టుగూడెం ప్రాథమిక పాఠశాల నేమ్‌బోర్డులో వరంగల్ జిల్లా గానే దర్శనమిస్తుంది. విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు కనీసం పాఠశాల నేమ్‌బోర్డులో జిల్లా మహబూబాబాద్ ఉండాలన్న ఆలోచన లేకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా బుధవారం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు రాకపోవడంతో సిఆర్‌పి విధులు నిర్వహించారు.

# బిఆర్ఎస్ హయాంలోనే భూపాలపల్లి సమగ్రాభివృద్ధి

డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



ప్రజాపక్షం/భూపాలపల్లి : బిఆర్ఎస్ హయాంలోనే భూపాలపల్లి అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, 26 నెలల కాంగ్రెస్ పాలనలో భూపాలపల్లి అభివృద్ధి పూర్తిగా శూన్యమైందన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్నాయని రోజుకో మంత్రి వచ్చి మున్సిపాలిటీ వందకు పైగా శిలాఫలకాలు వేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆశావాహులు అధిక సంఖ్యలో ముందుకు వస్తుండడంతో ఓర్వలేని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 50 శాతం మందికే రైతుబంధు ఇచ్చి మిగిలిన రైతులను మోసం చేసిందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండాను భూపాలపల్లిలో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బడితెలా సమ్మయ్య, మేకల సంపత్ కుమార్ యాదవ్, పూర్ణచందర్, మాడ హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయునికి ఘన వీడ్కోలు



ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలకేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య ఆధ్వర్యంలో అభినందన వీడుకోలు సమావేశాను నిర్వహించారు. పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సమ్మెట వీరయ్య ఈనెల పదవీవిరమణ పొందుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయ బృందంతో పాటుగా విద్యార్థులు బంధు మిత్రులు వీరయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి, పూర్వ ప్రధానోపాధ్యాయుడు గౌరిశెట్టి రాజన్న,సెయింట్ పీటర్స్ పాఠశాల అధినేత నారాయణరెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ అధికారిగా బొద్దు ప్రసాద్



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ జిల్లా గీసుగొండ మండల కమ్యూనిటీ హెల్త్ అధికారిగా బొద్దు ప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్‌గా, ఎస్సి, ఎస్టీ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉండి డిపార్ట్మెంట్ లో అన్ని క్యాడర్‌ల సమస్యలను సమన్వయ పరుస్తూ అధికారులకు, ఉద్యోగులకు వారిదిగా ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. హెల్త్ ఆఫీసర్ల క్షేమ సౌకర్యాలను మెరుగుపరుచుతూ, అనేక కార్యక్రమాలు, సామాజిక ఉద్యమాలు చేపడుతూ గీసుకొండ మండలం హెల్త్ అధికారిగా మరింత సేవ చేసేందుకు ప్రజలకు ఎల్లప్పుడూ శ్రద్ధ వహించి ముందుకు ఉంటానని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు పలువురు అధికారులు బి. నెహ్రు చంద్, వేణు గోపాల్, హనము నాయక్, సాంబయ్య, రమేష్, శ్రీనివాస్, కమలాకర్, ప్రకాష్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## నామినేషన్ దాఖలు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజైన బుధవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గుంటుకు శిరీష రాజు14వ వార్డు నుండి నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన హామీ మేరకు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేయగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తనను గెలిపిస్తుందని అన్నారు. ముఖ్యంగా గత కౌన్సిల్లో పనిచేసిన తాను ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించినట్లు గుర్తు చేశారు. తన వార్డులో సీసీ రోడ్లు, తాగునీరు, మురికి కాల్వల నిర్మాణం, విద్యుత్ తదితర పథకాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యక్తిగత పథకాలను పేదలకు వర్తింపజేయనున్నట్లు హామీ ఇచ్చారు.

## ఉత్తీర్ణత శాతం పెరగాలి

### జిల్లా విద్యాధికారి విజయ



**ప్రజాపక్షం/రేగోడ్ :** పదవ తరగతిలో ఉత్తీర్ణ శాతం పెరగాలని డిఇవొ విజయ అన్నారు బుధవారం రేగోడ్ కస్తూర్బా విద్యాలయం ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు కస్తూర్బా విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రారంభమైందని పదవ తరగతి ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు విద్యారిన్థులతో మాట్లాడారు. అనంతరం ఉన్నత పాఠశాలలో తనిఖీ చేయగా విద్యార్థుల సంఖ్య లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్ని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ జగదీశ్వరి ఎంఇవొ గురునాథ్, కస్తూర్బా విద్యాలయం ప్రత్యేక అధికారి స్వయం ప్రభ కాంప్లెక్స్ హెచ్ఎం సుశీల చంద్రశేఖర్, సిరిపి సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని మెరీడియన్ పాఠశాల డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి,రాజావెంకట్‌రెడ్డిలు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులలో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఈకో క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణంలో మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, చెత్త వర్గీకరణ, నీటి సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు స్వచ్ఛతపై ప్రమాణం చేసి,పర్యావరణం కాపాడంలో తమ వంతు బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకో క్లబ్ విద్యార్థులు పోస్టర్లు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.

# మంత్రుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

### రేవంత్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్‌లాగా పని చేయండి

### గెలుపు మీది అభివృద్ధి మాది

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :**. హుస్నాబాద్‌లో జరుగబోవు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఒక రేవంత్‌రెడ్డి, ఒక పొన్నం ప్రభాకర్‌లాగ పని చేయండి, ఇక్కడ ఉన్న 20 స్థానాలు కాంగ్రెస్ గెలుపొంది మున్సిపల్ పీఠంపై కూర్చోవాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ సన్నాహక సమావేశ కార్యక్రమానికి ఇంచార్జ్‌గా హజరై మాట్లాడుతూ పట్టణంలో ఉన్న 20 వార్డుల్లో గెలుపు మీది, పట్టణంతో పాటు నియోజకవర్గంను అభివృద్ధి చేసే బాధ్యత మాదని మంత్రి నాగేశ్వర్ రావు అన్నారు. హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నాడని పేర్కొన్నారు. ప్రతి మంత్రి మండలి సమావేశంలో హుస్నాబాద్‌లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయుటకు అన్ని విధాల కృషిచేస్తున్నారని అతి తొందరలోనే పూర్తి చేసి నీళ్లు అందిస్తామని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ ఎస్ పార్టికి చెందిన హుస్నాబాద్ మున్సిపల్ తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ అకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ ఐలేని అనితరెడ్డి, మాజీ ఎంపిపి అకుల వెంకన్నతో పాటు పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు, కొహెడ మండలానికి చెందిన పలువురు సర్పంచులు మంత్రుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నెల 11న ఎన్నికలు జరుగనున్నాయని, పట్టణంలో ఉన్న 20 వార్డుల్లో 20 స్థానాలు గెలుపొందాలని అన్నారు. సర్వే అధారంగా పార్టీ టికెట్ల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ లింగమూర్తి, సహకార సంఘం చైర్మెన్ శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మెన్ బంక చందు, కొహెడ మార్కెట్ చైర్మెన్ నిర్మలా జయరాజ్, సైదాపూర్ మార్కెట్ చైర్మెన్, ఎలుకతుర్తి, మార్కెట్ చైర్మెన్‌నులు సుధాకర్, సంతాజి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మేడారానికి బస్సుల్లో తరలి వెళ్తున్న భక్తులు

### వరంగల్ వన్ డిపో మేనేజర్ హర్షిత



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ హయగ్రీవా చారి గ్రౌండ్ నుండి మేడారానికి బస్సుల్లో ప్రయాణికులను సురక్షితంగా జాతరకు తీసుకు వెళ్లడం జరుగుతున్నదని ఆర్టిసి అధికారులు తెలిపారు. మేడారం వెళ్లడానికి హనుమకొండ డిపో, వరంగల్ 1 డిపో, వరంగల్ 2 డిపో, మూడు పాయింట్ల లాగా ఏర్పడడం చేయడం జరిగిందని తెలిపారు. మొదటి పాయింట్ వరంగల్ బస్టాండ్, రెండవ పాయింట్ కాజీపేట బస్టాండ్, మూడో పాయింట్ హయగ్రీవా చారి గ్రౌండ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులు గమనించాలని కోరారు. అలాగే హనుమకొండ నుండి మేడారానికి 540 బస్సులను రోజుకు రెండు ట్రిప్పుల చొప్పున నడిపిస్తున్నామని, మొత్తం మూడు వేల ట్రిప్పుల్లాగా నిర్ణయించామని వరంగల్ వన్ డిపో మేనేజర్ హర్షిత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడారం బయలుదేరే భక్తులకు, పోలీస్ సిబ్బంది, చిన్నపిల్లలకు మేడారం జాతరలో తప్పిపోకుండా చిన్నపిల్లలకు, 60 సంవత్సరాలు నిండిన పిల్లలకు చేతికి టాకీ ఇవ్వడం జరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపు, పబ్లిక్ టాయిలెట్స్, బస్సుల్లో 54 మంది నింపి పంపించడం జరుగుతుందని,ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి నాలుగు కిలోమీటర్లకు ఒక మెకానిక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున భక్తులు సురక్షితంగా మేడారం దర్శించుకుని క్షేమంగా ఇంటికి వెళ్లగలరని తెలిపారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే సిఎం కప్ క్రీడలు

### తహసీల్దార్ హెచ్ కోమి



**ప్రజాపక్షం / వేలేరు :** గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పలు క్రీడలలో పోటీలు నిర్వహించడం జరుగుతోందని వేలేరు మండల తహసీల్దార్ హెచ్ కోమి, ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న, ఎంఇఒ చంద్రమౌళి, ఎస్ఐ సురేష్, వేలేరు గ్రామ సర్పంచ్‌ల బిల్ల యాదగిరి అన్నారు. బుధవారం వేలేరు మండలకేంద్రం శివారులోని గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడలు గ్రామీణస్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు గ్రామపంచాయితీ నుండి రాష్ట్ర స్థాయి వరకు పలురకాల పోటీలలో నిష్ణాతులను చేయడేకాకుండా యువతకు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని అన్నారు.క్రీడలలో ఉద్రేకాలకు వెల్లకుండా గాయాలు పాలుకాకుండా చూసుకోవాలని కోరారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పిడిలు,ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపతంగా నిర్వర్తించాలి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని ప్లాస్టిక్ సర్వే లైన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల అధికారులకు జోనల్ అధికారులకు బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. నిఘా బృందాలు సమర్థవంతంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలని హితువుపలికారు. ఎన్నికల సంఘం నిబందనలను తూచాతప్పకుండా పాటించాలని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనింగ్స్ నోడల్ అధికారి రామాచారి, ఎంసిసి నోడల్ అధికారి జగదీష్, జోనల్ అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** పకడ్బందీగా మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. బుధవారం నర్సాపూర్ ఎంపిడివొ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఆర్డిఒ, మైపాల్ రెడ్డి తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్ చరణ్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. అనంతరం నామినేషన్ పత్రాలను, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి కొనసాగాలన్నారు. నామినేషన్ పత్రాలలో తప్పులు నింపకుండా చూడాలన్నారు. నామినేషన్ పత్రాలతో పాటు జతచేసే జిరాక్స్‌లను సరిచూసి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డివొ మైపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఇరిగేషన్ ఇఇకి వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మల్లన్నసాగర్ కెనాల్‌లో నీరు లేకపోవడం మూలంగా బోరు బావుల్లో నీటి మట్టాలు తగ్గి పంటలకు సాగునీరందటం లేనందున కెనాల్‌కు నీరు విడుదల చేయాలని రైతులు వినతి పత్రం అందజేశారు. బుధవారం మండల పరిధిలోని తిగుల్ గ్రామానికి చెందిన రైతులు ఇరిగేషన్ ఈఈ రఘునాథ్‌కు వినతిపత్రం అందించి కాల్వద్వారా నీరు విడైదల చేసి తమ పంటలను కాపాడాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పధించి సాగు నీటి విడుదల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నీల్లు విడుదల చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## మండల కేంద్రంలో గ్రామసభ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామంలో పారిశుద్ధ్యం, అండర్ డ్రైనేజ్, వీధిలైట్లు, కచేరి, మంచి నీటి సమస్యలపై చర్చించి ఇట్టి పనులు పూర్తయ్యేలా చేస్తామని గ్రామ సభ ద్వారా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ గేరి గంటి బాబు, కార్యదర్శి నర్సింలు ,వార్డు సభ్యులు ప్రశాంత్, బండారి ఎల్లం, తాడేం లత, సామల సవిత మహేష్, నాయిని లక్ష్మణ్, పుష్ప, నగేష్, కాంగ్రెస్ నాయకులు నసీరుద్దీన్, పంజా మహేందర్, టిఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, శ్రీకాంత్ గౌడ్,రంజిత్ గౌడ్, ఫాజిల్, మావురంరాజు, నాయిని వెంకటేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ ఆవేదన

**ప్రజాపక్షం/హత్నూర :** హత్నూర మండలం రొయ్యలపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ గత ఆరు నెలలుగా ప్రసూతి సెలవుల్లో ఉండడం వల్ల తను విధులకు హాజరుకాలేదని అది తెలుసుకోకుండా స్థానిక సర్పంచ్ తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇబ్బందులు గురిచేస్తున్నారని కాల్వగడ్డ లక్ష్మి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తను బీరంగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఆమె కన్నీరు మున్నీరవుతూ తెలిపారు. గత ఆరు నెలల క్రితం గర్భం దాల్చడంతో వైద్యుల్య సూచనమేరకు మెడికల్ సెలవులు అవసరమని తెలిసింది. దీంతో నా పై అధికారులకు తెలియజేయడంతో నా ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేనందువల్ల తనకు మెడికల్ సెలవులు 6 నెలలు మంజూరు చేశారని అంగన్వాడీ టీచర్ లక్ష్మి తెలిపారు. పూర్తి సమాచారం తెలుసుకోకుండా గ్రామ సర్పంచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తనను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. సెలవులలో ఉన్నందున ఇంచార్జీ అంగన్వాడీ టీచర్ నెలనెలకు బాలింతలకు, గర్భిణులకు చిన్నపిల్లలకు సరిపడే సరుకులను పై అధికారులు సూచన మేరకు సరఫరా చేస్తున్నట్లు లక్ష్మి పేర్కొన్నారు. ఒక మహిళా అంగన్వాడీ టీచర్ అని కూడా చూడకుండా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అంతారం పోచాగౌడ్ తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుడి అంకితభావం



**ప్రజాపక్షం/నెక్కొండ :** ప్రభుత్వ పాఠశాలలంటేనే నిరాసక్తత అనే భావనకు చెక్ పెడుతూ తన అంకితభావంతో విద్యలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయుడు బడి భాస్కర్. వరంగల్ జిల్లా నెక్కొండ మండలానికి చెందిన ఆయన ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం మెండోజు గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా నిరంతరంగా ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లు, వివిధ సబ్జెక్టులలో, టాలెంట్ టెస్టుల్లో విద్యార్థులను ప్రథమ స్థానాలకు చేర్చడం, జిల్లా స్థాయి విజయాలతో పాటు రాష్ట్ర పోటీల్లో పాల్గొనే స్థాయికి విద్యార్థులను తీర్చిదిద్దడం ద్వారా భాస్కర్ ఉపాధ్యాయ బృందం వారి ప్రతిభను చాటుకున్నారు. ప్రత్యేకంగా గత రెండు విద్యా సంవత్సరాల్లో పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లోవిశ్వాసం మరింత బలపడింది. ఈ క్రమంలో ఆయన సేవలను గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి గతంలోనే సన్మానించగా, తాజాగా గ్రామ యూత్ సభ్యులు, గ్రామస్తులు సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల్లెపల్లి యాదగిరి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాలమ్మహరి సింగ్, ఉల్లెంగుల నర్సయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి, డిజే శ్రీను, పీరని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌కి ఎంపిక

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** భూపాల్‌లోని ఎస్ఏజీఈ యూనివర్సిటీ లో జరిగిన సౌత్ వెస్ట్ జోన్‌లో కెయు నుండి వెయిట్ లిఫ్టింగ్ మహిళా విభాగములో 77కేజీల కేటగిరీలో సెలెక్ట్ అయి ఆల్ ఇండియాకు అనూష అర్హత సాధించిందని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ, కెయు ప్రొఫెసర్ వెంకయ్య తెలిపారు.



అనూష అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక అయిందని, పంజాబ్ యూనివర్సిటీ చండీఘడ్‌గడ్‌లో జనవరి 28 నుండి 31 వరకు జరిగే మహిళా వెయిట్‌లిఫ్టింగ్ 77కేజీల కేటగిరీలో పాల్గొనబోతున్నదని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ కాకతీయ యూనివర్సిటీ ప్రోఫ్.వై వెంకయ్య తెలిపారు.

# బిసిలకు 42 శాతం కేటాయించాలి

### మున్సిపల్ ఎన్నికలలో బిసిలు జనరల్ స్థానాల్లో పోటీ చేయాలి
### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/వరంగల్ :** మున్సిపల్ ఎన్నికలలో బిసిలకు రాజకీయ పార్టీలు 42 శాతం కేటాయించాలని, బిసిలు జనరల్ స్థానాల్లో పోటీ చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు అన్నారు. ఈ సందర్భాంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బిసిలకు చట్టబద్ధంగా 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు జరపడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం చెందాడని , శాసనసభలో బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నాడని, కేంద్రంలో బీసినని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ బిల్లులను పెండింగ్ లో పెట్టి ఆమోదించకుండా బిసిలకు తీరని అన్యాయం చేశాడన్నారు. కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు బిసిలకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు . బిసిల ఉద్యమాలు ఉద్రుతమైనప్పుడు చట్టపరంగా రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాకుంటే 42 శాతం పార్టీ టికెట్లు బీసీలకు ఇస్తామని పదేపదే చెప్పారని, కానీ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ పరంగా కూడా సీట్లు కేటాయించనందున బీసీలు జనరల్ స్థానాలలో పోటీ చేసి 51శాతం విజయాలు సాధించి బిసి ద్రోహులైన పార్టీలకు తగిన బుద్ధి చెప్పారన్నారు . ఇప్పుడు పార్టీ గుర్తులపై నిర్వహిస్తున్న 116 మున్సిపాలిటీలు,7 కార్పొరేషన్ల ఎన్నికలలోరాజకీయ పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు కేటాయించనిచో, బీసీ ద్రోహుల పార్టీలుగా మిగిలిపోతాయని హెచ్చరించారు. బిసిలు జనరల్ స్థానాలలో పోటీచేసి విజయం సాధించేందుకు దీక్షతో కృషి చేసి విజయ దుందుభి మోగించి బీసీల సత్తాను చాటాలని, రానున్న కాలంలో జనాభా ప్రాతిపదికన చట్టసభలలో, విద్యా, ఉద్యోగ తదితర రంగాలన్నింటిలో రిజర్వేషన్లు సాధించేందుకు బలమైన ప్రజా పోరాటాలు నిర్మించేందుకు సన్నద్ధం కావాలన్నారు.

# సమ్మక్క, సారలమ్మల పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు బొంకూరి రాజు

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** మేడారంపై కాకతీయ రాజులు చేసిన అధర్మయుద్ధాన్ని ఎదుర్కొని ప్రజలను రక్షించిన రక్షకులు పగిడిద్దరాజు, సమ్మక్క, సారలమ్మ మహారాణులే తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు పోరాటస్ఫూర్తి ప్రధాతలు అని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు తనకు కప్పం కట్టమని మేడారం పగిడిద్దరాజును ఆదేశిస్తే, తాము పన్ను కట్టమని మేడారం స్వతంత్ర స్వరాజ్యమని చాటి చెప్పారని,అధర్మ యుద్ధానికి వచ్చిన కాకతీయ సైన్యంపై పగిడిద్దరాజు కుటుంబం విరోచిత పోరాటం చేసి మేడారం ప్రజలకు రక్షకులుగా నిలిచారని, సమ్మక్క, సారలమ్మ మహారాణులు స్వధర్మాన్ని, స్వరాజ్యాన్ని రక్షిస్తూ ఒక విరోచిత పోరాట పటిమను స్ఫూర్తిని భావితరాలకు అందించారు అని అన్నారు. నేడు మన తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలందరూ మేడారం పగిడిద్దరాజు, సమ్మక్క, సారలమ్మల స్వరాజ్యాన్ని పునర్జీవింపజేయడం కోసం ప్రజాస్వామ్యంలో ఓటు అనే జ్ఞానఖడ్గంతో మూలవాసుల స్వరాజ్యాన్ని నిర్మించుకోవాలని అన్నారు. సమ్మక్క, సారలమ్మల సాక్షిగా బహుజన ప్రజలందరూ వజ్రాయుధం లాంటి ఓటు హక్కును మనీ, మద్యం, మాంసం లాంటి ప్రలోభాలకు అమ్ముకోకుండా స్వధర్మ మార్గంలో ఉంటామని ప్రతిమ భూని తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్యాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# యువతలో ఐక్యతను పెంపొందించడమే ఎన్‌సిసి లక్ష్యం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** దేశవ్యాప్తంగా యువతలో ఐక్యతను పెంపొందించడం, వారికి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సాహస స్ఫూర్తిని నేర్పించడం, నిస్వార్థ సేవను పెంపొందించడం, దేశానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉండేలా ప్రేరేపించడమే ఎన్‌సిసి ప్రధాన ఉద్దేశ్యాలని 10(టీ) వరంగల్, బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామ్ మధురై అన్నారు. ఏ సర్టిఫికెట్ కొరకు విజ్డమ్ హైస్కూల్ లో పరీక్షలు నిర్వహించగా డివిజన్‌లోని వివిధ పాఠశాలకు చెందిన 220 మంది క్యాడెట్లు హాజరయ్యారు. వీరందరికీ 10 (టీ) బెటాలియన్, వరంగల్ వారి ఆధ్వర్యంలో డ్రిల్, రాత పరీక్షలు నిర్వహించారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విజ్ డమ్ హైస్కూల్ కు చెందిన ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ కు సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి కల్పిస్తూ ఎన్‌సిసి సిఇఒ బ్యాడ్జిని అందజేశారు. ఈకార్యక్రమంలో పిఈటి లు రియాజ్, రాజేష్, మధు, పృధ్వీ, భద్రయ్య, ఇలియాస్, వీరభద్రయ్య, రాము, రాజేంద్రప్రసాద్, శివరాజ్, రఘుపతి రెడ్డి, రమ్య, ఫర్హాన, రవీందర్, స్వామి, యాస్మిన్, వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, నవీన్, భాస్కరాచారి, రాజు, సుమన్ లతో పాటు హవాల్దార్లు సందీప్ పవార్, గణేష్, శర్మ నారాయణ దూబే, ఎన్‌సిసి ఎఎన్ఒలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్, వారి అనుచరులు, మాజీ జెడ్పిటిసి పెండం రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుకల రాజు, యువ నాయకుడు పెండం శివానంద్, వైఎస్సార్‌సిపి రాష్ట్ర యూత్ సభ్యులు దినేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలు నాయక్, గాండ్ల రాజు, మేడం శీనన్నలకు బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పెద్ది సుదర్శన్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీలో 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న మున్సి



పల్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంకటనారయణగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తినిశ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కన్వీనర్, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బిఆర్ఎస్‌వి నియోజకవర్గ నాయకులు, పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మంగపేట :** మండల కేంద్రంలో శ్రీ ఉమ చంద్రశేఖర స్వామి ఆలయంలో బుధవారం జిల్లా కల్లు గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు గాజుల ఈశ్వర్ గౌడ్ ఆధ్యర్యంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ములుగు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జల్లా కమిటీ సభ్యులు లోడే శ్రీనివాస్ గౌడ్, నక్క యాకయ్య గౌడ్, లోడే కృష్ణ గౌడ్, గౌని రమేష్, గంట రాజు గౌడ్, బండపెల్లి గోపాల్ గౌడ్, బంబోతుల సత్యం గౌడ్, రాంగాని నరేందర్ గౌడ్, చామకూరి రమేష్ గౌడ్, బూర సుధాకర్ గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్, గొల్లపెల్లి సంపత్ గౌడ్ పాల్గొన్నారు.

## బాకీ కార్డుల పంపిణీ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని 30వ వార్డులో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ బండి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ ఉన్న పథకాలను వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ మోటూరి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నికల్లో అమలుగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పి ఓడించాలని కోరారు. నర్సంపేట పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుకు సంబంధించిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాళులు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు వంశరాజుల కాలనీకి చెందిన బండారి రాజు అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం వారి నివాసానికి వెళ్లిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మృతుడి భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో తాము ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు, కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మాజీ జడ్పీటీసీ బానోతు సింగిలాల్, కాంగ్రెస్ నాయకులు చిటూరి అశోక్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిటూరి రాజు, స్థానిక నాయకులు యాకయ్య తదితరులతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మేడారం మహాజాతరకు వెళ్లే భక్తులు సౌకర్యార్థం సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో వరంగల్ బస్‌స్టేషన్ ప్రాంగణంలో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి వెళ్లే వందలాది మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ప్రయాణంలో ఉన్న భక్తులకు ఇది ఎంతో ఉపశమనం కలిగించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని సఫలీకృతం చేయడంలో సాయి సేవాదళ్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు విశేషంగా కృషి చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సాయి సేవాదళ్ అధ్యక్షులు ఆరుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులకు సేవల చేయడమే మా ధ్యేయం అని అన్నారు.

## ఏడుపాయల ఆలయ ఇఒగా వీరేశం

ప్రజాపక్షం/పాపన్నపేట:రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయ ఈవోగా ఎం.వీరేశంను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని కుషాయిగూడ లో ఉన్న శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఏడుపాయల వనదుర్గామాత ఆలయ ఈవోగా బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ను రంగారెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖకు బదిలీ చేశారు. దీంతో బుధవారం ఈఓ వీరేశం ఆలయానికి చేరుకొని వనదుర్గామాత దర్శనం అనంతరం బాధ్యతలు చేపట్టారు.

## పశువులకు గర్భకోశ వ్యాధి టీకాలు

ప్రజాపక్షం/నిజాంపేట్:పశువులకు గర్భకోశ వ్యాధి టీకాలు పశుసంవర్ధక శాఖ సహకారంతో అందివ్వడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి మణికుమార్ అన్నారు. నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్ ఆధ్వర్యంలో రైతుల పశువులకు టీకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లేగ దూడలు పుట్టిన 15 రోజుల నుండి ఆరు నెలల వరకు నట్టల నివారణ మందులు తాగించడం వల్ల లేగ దూడలు ఎదుగుతాయన్నారు. రైతులు ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సప్న గోపాలమిత్ర సభ్యులు బాబు సంతోష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తరపున రాజేందర్ నామినేషన్

ప్రజాపక్షం/సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణం లోని 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరపున పొన్న రాజేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం ,పట్టణాభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని పొన్న రాజేందర్‌రెడ్డి తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## రాజశ్యామల యాగంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రజాపక్షం/సంగారెడ్డి:రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని పోతిరెడ్డి పల్లి చౌరస్తా సమీపంలో దత్తగిరి ఆశ్రమం ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన శ్రీ రాజ శ్యామల యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్ నేతృత్వంలో పండితుల వేద పాఠశాల ం నిర్వహిస్తున్నదని విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు తమ మంత్రోచ్చారణతో రాజా శ్యామల దేశ భవిష్యత్తునుయాగం ను మంత్రి దామోదర్ రాజనర్సింహ చే నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం లో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## రామాయంపేటలో ఘోర రోడ్డు ప్రమాదం..ఇద్దరు మృతి

### మరో ముగ్గురికి తీవ్రగాయాలు



ప్రజాపక్షం/రామాయంపేట:రామాయంపేట మండలం అక్కన్నపేటలో ఘోర రోడ్డు ప్రమాదం సంబవించింది. బుధవారం కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన పూసల బాస్కర్ అతని బార్య మంజుల, కుమార్తె అక్షర, కుమారుడు అభిలాతో పాటు అదే గ్రామానికి చెందిన పావనిలు హవేళి ఘనపురం మండలం పాతూరులో జరిగే వారాంతపు సంతపు ఆటోలో వెళ్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఆటో డీకొట్టడంతో ఈప్రమాదం చోటుచేసుకుంది. ఈప్రమాదంలో మంజుల అక్కడికి అక్కడే మృతిచెందగా తీవ్రంగా గాయపడ్డ బాలరాజును మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో చేగుంట వద్ద మృతిచెందారు. వారి పిల్లలు అక్షర, అభిలతో పాటు పావనిలకు తీవ్రగాయాలు కావడంతో వారిని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పి మహేందర్ రామాయంపేట వైపు వెళ్తుండగా ప్రమాదం జరుగడంతో అతనే స్వయంగా వ్యక్తిగత సహాయకులతో కలిసి క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఎక్కించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. రామాయంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. బార్యభర్తలు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో వారి పిల్లలు అనాథలుగా మిగిలారు. చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే ఇద్దరు ఒకేసారి మృత్యువాతకు గురికావడంతో బస్వాపూర్ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## మెదక్ జిల్లాలో తొలిరోజు 26 నామినేషన్లు



ప్రజాపక్షం/మెదక్:మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తొలి రోజు మెదక్ జిల్లాలో 26 నామినేషన్లు దాఖలు అయ్యాయి.జిల్లాలో మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట మున్సిపాలిటీలలో మొత్తం 75 వార్డులు ఉండగా, బుధవారం తొలిరోజు 26 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ 13, బిఆర్ఎస్ 6, బిజెపి 4, స్వతంత్రులు 3 నామినేషన్లు ఉన్నాయి. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన నామినేషన్ల ప్రక్రియలో ఆశావాహులు తరలివచ్చి నామినేషన్లను వేశారు. ఆయా పార్టీల నుంచి బీఫాంలు ఇవ్వనప్పటికీ అభ్యర్థులు ముందస్తుగా నామినేషన్లను దాఖలు చేశారు. జిల్లాలోని మున్సిపాలిటీల్లో అత్యధికంగా మెదక్ లో 12 నామినేషన్లు దాఖలుకాగా, అత్యల్పంగా నర్సాపూర్ లో ముగ్గురు మాత్రమే నామినేషన్లు వేశారు. మెదక్ మున్సిపాలిటీలో మొత్తం 12 నామినేషన్లు వచ్చాయి. ఇందులో 5 బిఆర్ఎస్, 5 కాంగ్రెస్, 2 బిజెపి పార్టీల తరపున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే నర్సాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 3 నామినేషన్లు వేయడం జరిగింది. అందులో ఒకటి కాంగ్రెస్, 02 ఇండిపెండెట్ అభ్యర్థులు నామినేషన్ వేశారు. అలాగే తూప్రాన్ మున్సిపాలిటీలో మొత్తం నాలుగు నామినేషన్లు వేశారు. అందులో 2 కాంగ్రెస్, 2 బిజెపి ఉన్నాయి. రామాయంపేట మున్సిపాలిటీలో మొత్తం 7 నామినేషన్లు వచ్చాయి. అందులో 5 కాంగ్రెస్, 1 బిఆర్ఎస్, 1 స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. ఆయా మున్సిపాలిటీల్లో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. కాగా గురు, శుక్రవారాల్లో నామినేషన్లు భారీగా పడే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం




ప్రజాపక్షం/సంగారెడి:మేరా యువ భారత్ సంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అక్షర స్కూల్ గ్రౌండ్స్‌లో మై భారత్ మై ఓటు ,18+ఓటు అకృతి లో విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం రంజిత్ రెడ్డి మేరా యువభారత్ సంగారెడ్డి జిల్లా కార్యక్రమ అధికార జి కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ రాజయ్య, బిఎల్ లక్ష్మి సాయి రామ్, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగ నిబందనలు పార్లమెంటు శాసనాలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తారని అందుకు గాను స్వచ్ఛంద ప్రతిపత్తి గల ఎన్నికల సంఘం పనిచేస్తుందని ఇది 1950 జనవరి 25 నుండి అమలులోకి వచ్చిందని అన్నారు. 2011 నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25వ జాతీయ ఓటర్ల దినోత్సం గా ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ప్రతి సంవత్సరం 18 సంవత్సరాలు దాటినటువంటి కొత్తగా ఓటు హక్కు పొందే వారికి ఓటరు జాబితాలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని వారికి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియజేస్తూ ప్రతి ఒక్కరిని ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వారికి నచ్చినటువంటి వ్యక్తులను ఎన్నుకొని చట్టసభలకు పంపుతారని అలా ఎన్ను కోబడినటువంటి నాయకులే ప్రభుత్వాని నడుపుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని అన్నారు. మరి ఇంతటి ప్రాముఖ్యం ఉన్నటు వంటి ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించడం ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమఅధికారి కిరణ్, కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జనవరి 25నజాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని ఈ దినోత్సవాన్ని 2011 జనవరి 25 నుంచి నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రతి సంవత్సరము అర్హత కలిగినటువంటి 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేస్తూ వారికి ఓటరు ఐడి కార్డులను అందజేస్తున్నామని ప్రతి గ్రామం నుండి కూడా బ్లాక్ స్థాయి అధికారులు వారిని గుర్తించి వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఎన్నికలు జరిగినప్పుడు తప్పకుండా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ,ఓటు శాతాన్ని పూర్తి స్థాయిలో పెరిగే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొనాడం జరిగింది.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన అయేషా



ప్రజాపక్షం/ సిద్దిపేట : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం గజ్వేల్, చేర్యాల మున్సిపాల్టీ నామినేషన్ ప్రక్రియ జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఆయేషామస్రత్ ఖానం ఐఎఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఏలాంటి ఫిర్యాదులు చేయాలన్న ఫోన్ నెం 9014192463ను సంప్రదించాలన్నారు. ఎన్నికల పరిశీలకులు అయేషా మస్రత్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల 2026 ప్రక్రియలో భాగంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సమావేశంలో కలెక్టర్ మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అయేషా మస్రత్ ఖాన్‌ను జిల్లా ఎన్నికల అధికారి హైమావతి మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందచేశారు. జిల్లాలో చేర్యాల, దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల గురించి చర్చించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో... జాగృతి అభ్యర్థులు బరిలో నిలుస్తారు

ప్రజాపక్షం/గజ్వేల్:జాగృతి వ్యవస్థాపక చైర్మన్ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి అభ్యర్థులు పోటీలో ఉంటారని రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని గజ్వేల్, తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుండగా, జాగృతి కార్యకర్తలు, కవితక్క అభిమానులు, తెలంగాణ కోసం ప్రాణాల కోసం ప్రాణాలర్పించిన కుటుంబాలను బరిలో నిలుపుతున్నట్లు స్పష్టం చేశారు. అయితే జాగృతి పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఇప్పటికే ఎన్నికల కమిషన్ కు దరఖాస్తు చేసుకోగా, కాస్త ఆలస్యం అవుతున్న దృష్ట్యా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తమకు స్నేహ హస్తం అందించడంతో సింహం గుర్తుపై పోటీ చేస్తున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ గత ప్రభుత్వాల అవినీతి, అక్రమాలు, బీసీ రిజర్వేషన్ అమలు, హక్కుల సాధనపై ప్రజలను చైతన్యం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో 60 శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలను ఓటు బ్యాంకుగా ఆయా పార్టీలు వాడుకుంటున్నట్లు విమర్శించారు. పాలకులకు కనువిప్పు కలిగించడమే లక్ష్యంగా తమ పార్టీ బరిలో ఉంటుందని వివరించారు.

## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి..

ప్రజాపక్షం/బెజ్జంకి:ఫిబ్రవరి నెలలో జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసి సిద్దిపేట జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ కోరారు.బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు వద్ద హమాలీ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించగా వారు హాజరై మాట్లాడారు.దేశంలో కొట్లాడి సాధించుకున్న 48 కార్మిక చట్టాలను మారుస్తూ 4 లేబర్ కోడ్‌గా కేంద్ర ప్రభుత్వం మారుస్తూ కార్మికుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తుందని అన్నారు.అంతేకాకుండా వామపక్ష పార్టీల సహకారంతో యూపిఏ ప్రభుత్వంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకోస్తే మహాత్మా గాంధీ పేరును తొలగించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.దేశంలో పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తు దేశ సంపదను ఆదాని అంబానీలకు దారాదత్తం చేస్తుందని అన్నారు.బీజేపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నియంతలా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసి నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట రెడ్డి,మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,సహాయ కార్యదర్శి సంగెం మధు,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్,ఏఐటియూసి నాయకులు పండుగ పర్శరాములు,కుంట లక్ష్మణ్,గంగుల బాలయ్య,కనంగ్ల చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రోడ్డు ప్రమా దంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని కోమల్లలో బుధవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం కోమల్ల గ్రామానికి చెందిన పెద్దపల్లి రాకేష్ (23) జనగామలో వెల్డింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో జనగామలో వెల్డింగ్ పనులు ముగించుకుని మండల కేంద్రంలోని తన స్నేహితుడిని కలిసేందుకు రాత్రి సమయంలో బస్సు ఎక్కి సబ్ స్టేషన్ సమీపంలో బస్సు దిగి ఎదురుగా ఉన్న చెంచు రమేష్ ఇంటి వైపు ఉన్న సర్వీస్ రోడ్డుకు దాటుతుండగా అదే సమయంలో హైధరాబాద్ నుండి హన్మకొండ వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు వేగంగా ఢీకొట్టింది. దీంతో రాకేష్ తలకు బలంగా తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గుర్తించి 108 వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు హైధరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ యాదవ్ తెలిపారు. మృతునికి తల్లి, తండ్రి, అన్నయ్య ఉన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటికి మొదటిరోజు ఏడునామినేషన్లు



**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మున్సిపాలిటి ఎన్నికల్లో పోటీ చేసేందుకు మొదటిరోజు బుదవారం ఏడు నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. 1వ వార్డు నుండి గజవాడ లావణ్య, 3వ వార్డు నుండి గుగులోతు రవి, 4వ వార్డు బైరం స్వప్న , 7వ వార్డు నుండి ఎర్రం సత్యనారాయణ, 10వ వార్డు నుండి ఎనిశెట్టి అశోక్, మద్దెల మాదవి, 11వ వార్డు నుండి చింతల సౌమ్యలు నామినేషన్లు దాఖలు చేశారు. పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో నామినేషన్లను అధికారులు స్వీకరిస్తున్నారు. అదనపు కలెక్టర్ నగేష్, తహశీల్దార్ రజనికుమారి, ఎంపిడివో షాజిలోద్దిన్‌లు నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షించారు.

## నిజాంసాగర్‌లో సిఎం కప్ క్రీడలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలస్థాయి సీఎంకప్ క్రీడాపోటీలు ఈనెల 29, 31 తేదీలలో జవహర్ నవోదయా విద్యాలయంలో నిర్వహించబడతాయని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహఇస్తుండగా కబడ్డీకి ఓపెన్ టు ఆల్, వాలీబాల్ 18 సం.లు పైబడిన బాల బాలికలకు నిర్వహించబడతాయన్నారు. 31వ తేదీనా ఖోఖో 18 సం.ల పై బాల బాలికలకు, అథ్లెటిక్స్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్లకు బాల బాలికలకు నిర్వహించబడతాయన్నా రు. అదే విధంగా యోగా, కరాటే, చెస్ పోటీలు నిర్వహించబడతాయన్నారు. ఏర్పడి మండల స్థాయి క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని, పంచాయతీ కార్యదర్శులు తమ తమ గ్రామపంచాయతీ జట్లకు ఇంచార్జీగా వ్యవహబూరించాలని ఎంపీడీఓ శివకుమార్, ఎంఈఓ వై.తిరుపతిరెడ్డిలు కోరారు.

## ఎస్‌సి విద్యార్థులు స్కాలర్‌షిప్ ఆధార్ సీడింగ్ త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో చదివే ప్రీ మెట్రిక్ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు కొరకు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థులు బ్యాంక్ అకౌంట్లను అధార్ సీడింగ్ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్సీ సంక్షేమ వసతి గృహాల సంక్షేమఅధికారులు,విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్సీ హాస్టల్‌లో చదువుతున్న ప్రీ మెట్రిక్ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ హాస్టల్‌లో చదువుతున్న 863 ప్రిమెట్రిక్ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల బ్యాంక్ అకౌంట్లను వారి ఆధార్ నెంబర్లను అనుసందానించని మూలంగా పెండింగ్‌లో ఉన్నాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ విద్యార్థుల బ్యాంక్ అకౌంట్లకు ఆదార్ సీడింగ్ చేసేందుకు కలెక్టరెట్‌లోని ఎన్ఐసి వారితో ప్రత్యేకంగా కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. వేగంగా బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి హమీద్. మండల విద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్సీ వసతి సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికలు విధులు నిర్వర్తించాలి

### జనరల్ ఆబ్జర్వర్ ఉదయ్ కుమార్



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** జిల్లాలో మున్సిఫల్ ఎన్నికలను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా నోడల్ అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాద్యతయుతంగా నిర్వర్తంచాలని జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ సూచించారు. బుదవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశమందిరంలో జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకులు ఉదయ్‌కుమార్ నోడల్ అధికారులతో సమావేశమై జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై వివరాలను సాదారణ పరిశీలకులను వివరించారు. నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో ఆయా నోడల్ అదికారులకు కేటాయించిన విదుల అమలు పురోగతి ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై సాదారణ పరిశీలకులు వివరంగా ఆరాతీశారు. దీనిపై నోడల్ అధికారులు తమ బాద్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్బంగా సాదారణ పరిశీలకులు పలు సూచనలు చేసి ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోపాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నోడల్ అదికారులు జానకి రెడ్డి ,వెంకటేశ్వర్లు ఎస్‌బి రామాచారి ,అఖిలేష్ రెడ్డి, అరుణ, తులచ్యనాయక్ , జగదీష్, కిరణ్ కుమార్, చలపతి, బాల్‌రాజ్ ,విజయల క్ష్మి, స్వప్న ఎన్నికల విభాగపు అదికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి నితిక పంత్ తెలిపారు. బుధవారం కాగజ్ నగర్ పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంతో పాటు డిఎవి పబ్లిక్ స్కూల్ లోని డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల సమీపంలో 100 మీటర్ల వరకు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులను లోపలికి అనుమతించకూడదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం పట్టణ పరిధిలోని బట్పల్లి ఎక్స్ రోడ్, వినయ్ గార్డెన్ వద్ద ఉన్న అగ్రికల్చర్ చెక్ పోస్టులను తనిఖీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. తనిఖీల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి పాల్గొన్నారు.

## నామినేషన్ల దాఖలు మొదటి రోజు ప్రశాంతం

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ నగరపాలక సంస్థ లో మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షణ లో పోలీస్ బందోబస్తు మద్య ప్రశాంతంగా ముగిసింది. నగరంలోని మొత్తం 66 డివిజన్లకు సంబంధించి 33 నామినేషన్ కౌంటర్లలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నామినేషన్ల ను స్వీకరించి...ఎన్నికల సంఘం రూపొందించిన ఆన్ లైన్ టి పోల్ వెబ్ సైట్ లో వివరాలను ఎప్పటికప్పుడు పొందుపరిచారు. మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో మొత్తం 76 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయగా 66 డివిజన్ల లో మొత్త 80 నామినేషన్లు రావడం జరిగింది. నామినేషన్ల ప్రక్రియను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ స్వయంగా రిటర్నింగ్ అధికారుల కౌంటర్లను సందర్శించి తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది. అంతే కాకుండా నగరపాలక సంస్థ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా కమీషనర్ నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి మొదటి రోజు సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీస్ బంధోబస్తు మద్య డివిజన్ల వారిగా పోటీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించడం జరిగిందని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు ధాఖలైన ప్రతి నామినేషన్ ప్రత్రాన్ని ఎన్నికల నియమావళి అనుసరించి ఉందా... లేదా అన్న కోణంలో తనిఖీ చేసి పరిశీలన చేస్తూ, ఎన్నికల సంఘం రూపొందించిన ఆన్ లైన్ టీ పోర్టర్ లో ఎప్పటికప్పుడు నామినేషన్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## ఫిబ్రవరి 2న మండలస్థాయి క్రీడలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 2న సీఎం కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తునన్నట్లు ఎంపీడీవో మమతాభాయ్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించే అథ్లెటిక్స్, కబడ్డి, ఖోఖో, వాలీబాల్, చెస్, కరాటే పోటీలలో పాల్గొని వారి ప్రతిభ కనబర్చాలని సూచించారు.

## జాతరకు కొమ్మూరికి ఆహ్వానం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని మన్సాన్‌పల్లి గ్రామంలో వైభవంగా జరిగే సమ్మక్క సారలమ్మ మహా జాతరకు రావాలని కోరుతూ జనగామ నియోజకవర్గ ఇంచార్జి మాజీ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, యువ నాయకులు ప్రశాంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. బుధవారం గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు వారికి కలిసి జాతర విశిష్టతను వివరించి అధికారికంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మసూద్, మాజీ సర్పంచ్ యాదగిరి, నర్సింహులు, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, మల్లయ్య, మల్లయ్య, కరుణాకర్, నవీన్, నరేష్, ప్రకాశ్, రవి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్ధికసాయం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** షాపెల్లి గ్రామానికి చెందిన దరిపల్లి వెంకటయ్య గత వారం రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాన్ని సర్పంచ్ తాళ్లపెల్లి సుభాష్ చంద్రబోస్, ఉప సర్పంచ్ మమత రాజు పరామర్శించి రూ.6వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లలిత ప్రభాకర్, ఎండీ ముస్తఫా, అనిల్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్లాబ్ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో చంద్రుగూడెం నూతన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిమిత్తం పూజా కార్యక్రమాలను గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు పంచాయతీకి చెందిన కడుదుల వెంకటలోఈ్మ కర్డుల లక్ష్మి వారికి నూతనంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిమిత్తం డబ్బులు మంజూరు కాగా భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి, స్వామి, ఎండి రసూల్, శ్రీనువాస్, చీరబోయిన కుమార్, సతీష్, శ్రీను, రాములు తదితరలు పాల్గోన్నారు.

## హుస్నాబాద్‌లో మొదలైన మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** హుస్నాబాద్ మున్సిపల్ రెండవ సాధారన ఎన్నికల భాగంగా నామినేషన్లు మొదటి రోజు నాలుగు ( 4) నామినేషన్లు వివిధ పార్టీలకు చెందిన పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. 13 వార్డులో ఇండిపెండేంటుగా బైరి శ్రీనివాస్ , 12 వార్డు నుండి గౌనెల మధుకర్ బి అర్ ఎస్ పార్టీ నుండి, కాంగ్రేస్ పార్టీ నుండి దండి లక్ష్మి 14 , 13 వార్డు నుండి ఉప్పల రాంరెడ్డి బిఅర్ ఎస్ పార్టీ నుంచి నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.